

సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్రస్థాయికి మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

సదాశివనగర్, ఫిబ్రవరి 3: సదాశివనగర్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ప్రణవి అనే విద్యార్థిని సోషల్ స్టడీస్‌లో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. శనివారం బాన్సువాడలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థిని ప్రణవితో పాటు గైడ్ టీచర్ లింగమయ్యను అభినందించారు.



జోరుగా యాసంగి సాగు

- జిల్లాలో ఇప్పటికే 90 శాతం మేర పంటల సాగు
- లక్ష్యానికి చేరువలో పంటల సాగు
- వరి, మొక్కజొన్న, శనగ, జొన్నవైపే రైతుల మొగ్గు
- జిల్లా వ్యాప్తంగా 3.45 లక్షల ఎకరాల్లో పంటల సాగు
- ఇందులో అత్యధికంగా వరి 2.05 లక్షల ఎకరాల్లో వేసిన నాట్లు
- ఈనెల చివరి కల్లా మరింత వరి సాగయ్యే అవకాశం

కామారెడ్డి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా యాసంగి సాగు జోరుగా సాగుతోంది. పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు. రైతులు సాధారణ విస్తీర్ణంలో 90 శాతం మేర పంటలు వేశారు. ఈనెల చివరికల్లా మిగితా 10 శాతం వరకు పంటలు సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. గత సీజన్ మాదిరిగానే ఈ సీజన్ సైతం కొంత ఆలస్యంగా ప్రారంభమైంది. వానాకాలం సీజన్ ముగింపులో కురిసిన వర్షాలు కూడా ఆలస్యానికి కారణమని చెప్పవచ్చు. యాసంగి మెల్లమెల్లగా పుంజుకుని ఆశించిన స్థాయిలో పంటల సాగు నమోదు చేసుకుంది. కాగా యాసంగిలో ప్రధానంగా నీటి వనరులకు అవకాశం ఉన్న భూముల్లో వివిధ పంటలను సాగు చేస్తున్నారు. జిల్లాలో ఎక్కువగా వరి, మొక్కజొన్న, శనగ, జొన్న, పొద్దు తిరుగుడు లాంటి పంటల సాగు వైపే రైతులు మొగ్గు చూపుతున్నారు.

జిల్లాలో పంటల సాగు ఇలా..

జిల్లాలో యాసంగి సీజన్‌లో ఇప్పటి వరకు రైతులు సుమారు 3.45లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేస్తున్నారు. జిల్లా సాధారణ సాగు 4.21 లక్షల ఎకరాలు కాగా ఇప్పటి వరకు సుమారు 90 శాతం మేర పంటలు సాగవుతున్నాయి. ఇందులో ప్రధానంగా వరి, మొక్కజొన్న, శనగ, జొన్న, పొద్దు తిరుగుడు పప్పు దినుసు పంటలను సాగు చేస్తున్నారు. జిల్లాలో ఈ యాసంగిలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తున్నారు. ఈ సీజన్‌లో 2.65లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకు 2.05లక్షల ఎకరాల్లో వరినాట్లు పడ్డాయి. ఈ నెల చివరికల్లా మరిన్ని వరినాట్లు పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మొక్కజొన్న 34,515 ఎకరాల్లో సాగైంది. శనగ 65,197 ఎకరాలు, జొన్న 31,878, గోధుమ 1,054, పొద్దు తిరుగుడు 5,202, కందులు 1,785, చెరుకు 1,015, సోయాబీన్ 546 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి.

వలస కూలీలతో నాట్లు

గత రెండు సంవత్సరాలుగా వానాకాలం, యాసంగి సీజన్‌లలో జిల్లాకు ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి వెతుక్కుంటూ వరి నాట్లకు కూలీలు వలస వస్తున్నారు. జిల్లాలోని బాన్సువాడ, నస్రూల్లాబాద్, బీర్కూర్, బిచ్కుంద, ఎల్లారెడ్డి, లింగంపేట, నిజాంసాగర్, పిట్లం, కామారెడ్డి, మాచారెడ్డి, భిక్కనూర్ ప్రాంతాల్లో వలసకూలీలు వరి నాట్లు వేస్తున్నారు. ఇక్కడి మధ్యవర్తులు కొందరు బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకువస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలకు ఎకరాన రూ.5,500ల నుంచి రూ.6,500ల వరకు వలస కూలీలకు చెల్లిస్తున్నారు. స్థానికంగా ఉండే కూలీలకు కూడా డిమాండ్ పెరిగింది. గతంలో రూ.300ల నుంచి రూ.400ల వరకు ఉండే కూలి ప్రస్తుతం రూ.500ల నుంచి రూ.600ల వరకు చెల్లిస్తున్నారు. మగ కూలీలకు రూ.700ల నుంచి రూ.800ల వరకు ఇస్తున్నారు. దీంతో పాటు జిల్లాకు సరిహద్దులో ఉన్న సిద్దిపేట, సిరిసిల్ల, మెదక్, నిజామాబాద్ జిల్లాల నుంచి పొరుగు గ్రామాలకు వరి నాట్లకు వచ్చే కూలీలకు రవాణా చార్జీలు అదనంగా చెల్లిస్తున్నారు. రైతులు మాత్రం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూలీలతో నాట్లలో వేగం పెరిగిందని చెబుతున్నారు.

యూరియాకు డిమాండ్

జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది యాసంగి సీజన్‌లో రైతులు వరి పంట సాగుకు మొగ్గు చూపుతుండడంతో యూరియాకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. దీంతో రైతులు యూరియాను తీసుకెళ్లడానికి ఆయా ప్రాంతాల్లో ప్రాథమిక సహకార కేంద్రాలు, డీసీఎంఎస్‌లు, ప్రైవేట్ డీలర్ల వద్దకు వస్తున్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగానే అధికారులు యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడ డిమాండ్ ఉందో గమనిస్తూ యూరియాను సరఫరా చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అదనంగా యూరియాను అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయాధికారులు చర్యలు చేపడుతున్నారు.

కాలువలు, చెరువులు, బోర్లపైనే..

జిల్లాలో ప్రధానంగా రైతులు సాగునీటి కాలువలు, చెరువులు, కుంటలు, బోర్లపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. నిజాంసాగర్, పోచారం, కౌలాస్‌నాలా ప్రాజెక్టులలో నీరు ఉండడంతో వీటి కింద సుమారు లక్షల ఎకరాల్లోనే వరినాట్లు వేస్తున్నారు. దీనికి తోడు చెరువులు, బోరు మోటార్ల కింద రైతులు సాగునీరు వినియోగించుకుంటున్నారు. పలు ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, ఇతర చిన్న నీటి వనరుల్లో సైతం ఆశించిన స్థాయిలో నీరు నిల్వ ఉంది. దీంతో భూగర్భజలాలు సైతం అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా చేస్తుండడంతో రైతులు బోర్ మోటార్లు వినియోగించుకుంటున్నారు. పలుచోట్ల కాలువల చివరి ఆయకట్టు ప్రాంతాలకు నీరు అంతంత మాత్రంగానే అందుతుంది. దీనికి తోడు కొన్నిచోట్ల భూగర్భ జలాలు దెబ్బతిని యాసంగి పంటలకు ఇబ్బంది కల్గుతుంది. ఇదే పరిస్థితి ముందు ఉంటే మరింత నష్టం తప్పదంటున్నారు.

పంట సాగు వివరాల నమోదు

జిల్లాలో కొన్ని రోజులుగా వ్యవసాయాధికారులు రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను నమోదు చేస్తున్నారు. జిల్లాలో క్లస్టర్ల వారీగా ఏఈవోలు ఈ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. రైతులు వేసిన పంటల విస్తీర్ణం బట్టి వ్యవసాయ ఉత్పత్తులు ఎంతమేర వస్తాయో అంచనా వేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ వివరాల ఆధారంగానే కొనుగోలు చేసే అవకాశం ఉండడంతో ముందస్తుగా పంటల వివరాలు నమోదు చేస్తున్నారు. భవిష్యత్తులో పంటల కొనుగోళ్లతో పాటు వ్యాపారులతో మాట్లాడేందుకు ఈ లెక్కలు ఉపయోగపడుతాయని అధికారులు చెబుతున్నారు.



సదాశివనగర్‌లో ఫైవ్ యాప్‌లో అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయాశాఖ అధికారిణి భాగ్యలక్ష్మీ

ఇక పక్కాగా ఎరువుల లెక్క

- కొరతకు చెక్ పెట్టేందుకు కొత్త యాప్
- ఫైవ్ యాప్ అందుబాటులోకి తెచ్చిన వ్యవసాయశాఖ
- డీలర్లు నమోదు చేసేలా చర్యలు
- నిల్వలపై ఎప్పటికప్పుడు అధికారుల నిఘా

సదాశివనగర్, ఫిబ్రవరి 3: ఎరువుల నిల్వలను ఖచ్చితంగా తెలుసుకునేందుకు వ్యవసాయశాఖ కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. పారదర్శకంగా రైతులకు విక్రయించేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకు గాను ఫర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టం(ఫైవ్) పేరిట కొత్త యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎరువుల కొరత చెక్‌పెట్టడమే కాకుండా, నిల్వలపై ఎప్పటికప్పుడు అధికారులు నిఘా ఉంచేందుకు ఇది తోడ్పడనుంది.

పక్కదారి పట్టకుండా చర్యలు

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతులకు రాయితీపై ఎరువులను అందిస్తోంది. చాలా ప్రాంతాల్లో డీలర్లు ఎరువులను పక్కదారి పట్టించి అక్రమాలకు పాల్పడుతున్నారు. వానాకాలం, యాసంగి పంటల సీజన్లలో ఎరువుల వినియోగం ఎక్కువగా ఉంటుంది. రైతుల డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ఫలితంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఎరువుల సరఫరాలో పారదర్శకతను మరింత పెంచేందుకు వ్యవసాయశాఖ కొత్త యాప్‌నకు రూపకల్పన చేసింది.

అధికారుల తనిఖీలు

పరిశ్రమల నుంచి వచ్చిన ఎరువులను అధికారులు ధ్రువీకరించడంతో పాటు నిల్వలు, విక్రయాలు ఈ పాస్ ద్వారా జరుగుతున్నాయా లేదా అనేది అధికారులు పర్యవేక్షిస్తారు. పంటల నమోదు లాగే ఇక నుంచి ఎరువుల దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి సంబంధిత డీలర్ ఎరువులను ఈ పాస్ ద్వారా విక్రయిస్తున్నారా లేదా అనేది తనిఖీ చేస్తారు. వారంలో రెండు రోజుల పాటు వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాలకు వెళ్లి క్షుణంగా పరిశీలిస్తారు. సరఫరాలో ఎక్కడ తేడా వచ్చినా సదరు డీలర్లపై చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది. ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ ప్రకారం దుకాణాల నిర్వహణ ఉందా లేదా అనేది తనిఖీల ద్వారా తెలుస్తోంది.

ఆన్‌లైన్‌లో క్రయ విక్రయాల నమోదు

డీలర్లు ఎప్పటికప్పుడు ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన పూర్తి వివరాలను యాప్‌లో నమోదు చేయడంతో పాటు ఈ పాస్ యంత్రాలు తప్పని సరిగా వినియోగించాల్సి ఉంటుంది. ప్రతీ డీలరు తమ దుకాణాల్లో చూపే నిల్వలు ఈ పాస్‌లో చూపించే నిల్వలతో సమానంగా ఉండాలి. విక్రయించిన రైతుల వివరాలతో పాటు రిజిస్టర్ లో సంతకాలు చేసి వాటిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.

తొలగనున్న ఇబ్బందులు

యాసంగి, వానాకాలం సీజన్‌లో రైతులు ఎక్కువగా డీఏపీ, యూరియాను వినియోగిస్తారు. కొత్తగా తీసుకొచ్చిన యాప్‌తో ఎరువుల దుకాణాల్లో ఉండే నిల్వల వివరాలు ఎప్పటికప్పుడు అధికారులు తెలుసుకునే వీలుంటుంది. ఎరువుల నిల్వలపై ఖచ్చితమైన లెక్కలు ప్రభుత్వం వద్ద ఉంటాయి. నిల్వలు సరిపడా లేకపోతే వెంటనే సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుంది. దీంతో రైతులకు ఎరువుల కొరత సమస్య ఉండదు.

పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 3: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రత్యేకాధికారుల పాలన ద్వారా అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రత్యేక అధికారుల పాలన ద్వారా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా పూర్తిస్థాయిలో తాగునీరు అందించడంతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ 526 గ్రామ పంచాయతీల్లో మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామన్నారు. ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకుని పని చేసే విధంగా బాధ్యతలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వేసవిలో తాగునీటికి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కార్యాచరణ రూపొందించి ప్రణాళికబద్ధంగా అమలు చేసే విధంగా గ్రామీణ నీటి సరఫరా అధికారుల సమన్వయం తో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతీ కుటుంబానికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఉపాధి హామీ కూలీల శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఈనెల 7 నుంచి 14 వరకు గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి 15న బాగా పని చేసిన వారిని సన్మానిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో సాయన్న, జడ్పీసీఈవో సాయాగౌడ్, డీపీవో శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈఈ మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఫిర్యాదు పెట్టెల ఏర్పాటు



ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఫిర్యాదుల పెట్టెలు

కామారెడ్డి టౌన్/భిక్కనూరు/దోమకొండ, ఫిబ్రవరి 3: కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మరో కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు. గతంలో ఆయా పట్టణాలు, గ్రామాల పరిధిలో పోస్టుబాక్స్‌లు ఏర్పాటు చేసి సమాచార మార్పిడికి పోస్టాఫీసులు కృషి చేశాయి. అదేతీరులో ప్రస్తుతం కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తేలు శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు నానా ఇబ్బందులుపడుతూ కామారెడ్డికి చేరుకుంటున్నారని ఎమ్మెల్యే గుర్తించారని అన్నారు. ప్రజా సమస్యలను ఈ ఫిర్యాదుల పెట్టెలో వేస్తే ఆయా గ్రామాల నాయకుల ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని వారి సమస్యలను తీర్చేవిధంగా ఈ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో వారి సమస్యలను రాసి వేస్తే వాటిని ఎప్పటికప్పుడు తీర్చేవిధంగా ఎమ్మెల్యే కృషి చేయనున్నట్లు తెలిపారు. కాగా ఈ శనివారం దోమకొండ, భిక్కనూరులో ఈ పెట్టెలను ఏర్పాటు చేసినట్లు ఆయా గ్రామాల అధ్యక్షులు తెలిపారు.

షబ్బీర్‌అలీకి శుభాకాంక్షలు చెబుతున్న పార్టీ నాయకులు



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా షబ్బీర్‌అలీ బాధ్యతల స్వీకరణ

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 3: రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ శాఖల సలహాదారుడిగా షబ్బీర్‌అలీని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. శనివారం సెక్రెటేరియట్‌లో షబ్బీర్‌అలీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు, కౌన్సిలర్‌లు, టీఎన్‌జీవోస్ నాయకులు వెళ్లి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, జిల్లా మహిళ అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి, జిల్లా నాయకులు దేవరాజ్‌గౌడ్, జడ్పీటీసీ నారెడ్డి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16న భారత్ బంద్ : ఐఎఫ్‌టీయూ

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 3: కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తు ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటించాలని ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారతస్థాయి భారత్ బందు విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ యూనియన్ నాయకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్మికుల సమ్మె గ్రామీణ బందు విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీలో నిర్ణయించినట్లు తెలిపారు.

శక్కర్‌నగర్‌లో చోరీ

బోధన్ రూరల్, ఫిబ్రవరి 3: బోధన్‌లోని శక్కర్‌నగర్‌లో మజ్దూర్ సభ సమీపంలో ఉన్న ఓ ఇంట్లో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఇంటి వారు వేరే ఊరికి వెళ్లగా ఇంట్లోని రూ. లక్షన్నర నగదుతో పాటు రెండున్నర తులాల బంగారం, 8 తులాల వెండి ఆభరణాలు చోరీ అయ్యాయని ఇంటి యజమాని అరుణ ఫిర్యాదు చేశారని, విచారణ చేపడుతున్నామని సీఐ వీరయ్య పేర్కొన్నారు.

వరద కాలువ ద్వారా ఎల్ఎండీ నీటి విడుదల ఆపాలి : వేముల

ఆర్మూర్ రూరల్, ఫిబ్రవరి 3: ఎల్ఎండీకి వరదకాలువ ద్వారా నీటి విడుదల అపాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శనివారం అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు కింద అయకట్టును, నిజామాబాద్ జిల్లాలోని శెట్‌పల్లి హన్మంత్‌రెడ్డి లిఫ్ట్ లక్ష్మీకెనాల్, గుప్తా, అలీసాగర్, ఎత్తిపోతల లిఫ్టులతో పాటు వివిధ లిఫ్టులను ప్యాకెజీ -21 కింద ఉన్న ఆయకట్టుకు తాగునీరు మిషన్ భగీరథ ద్వారా సాగునీరు ఇవ్వాల్సి ఉన్నందున వరదకాలువ ద్వారా ఎల్ఎండీకి నీటి విడుదల అపాలని ఆయన అధికారులకు సూచించారు. రైతుల కోరిక మేరకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడగా స్పందించిన అధికారులు వరదకాలువ నింపిన తర్వాత ఆపేస్తామని పేర్కొన్నారు.

షబ్బీర్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 3: రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల సలహాదారుడిగా శనివారం బాధ్యతలు స్వీకరించిన మాజీ మంత్రి షబ్బీర్‌అలీకి జిల్లాకు చెందిన ముఖ్యనేతలు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయనకు గడుగు గంగాధర్, తాహెర్‌బిన్‌హందాన్, ఆకుల లలితారాఘవేందర్ దంపతులు, కేశవేణు, భక్తవత్సలం(డీలి), మీసాల సుధాకర్‌రావ్, పప్పాఖాన్, గంగారెడ్డి, గడిల రాములు, తదితర నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

డిచ్‌పల్లి: ఎస్సీఎస్టీ, మైనార్టీల సలహాదారుగా నియమితులై సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్ అలీని డిచ్‌పల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్ శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

'శివ దీక్ష చాలా పవిత్రమైంది'

బోధన్ రూరల్, ఫిబ్రవరి 3: శివ దీక్ష చాలా పవిత్రమైందని నిత్యం శివనామస్మరణతో సకల శుభాలు కలుగుతాయని వేద పండితులు గణేష్ మహరాజ్ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వరాలయంలో శివస్వాములు శివ దీక్ష సేవా సమితి ఏకచక్రపురం ఆధ్వర్యంలో స్వాములకు భిక్షా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బోధన్ ఏసీపీ కిరణ్‌కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ స్వాముల పీఠం వద్ద శివ స్వాములతో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివగురు స్వాములు మాట్లాడుతూ నేటి నుంచి మొట్టమొదటిసారిగా శివ స్వాములు శ్రీశైలంలోని ఆలయం వరకు పాదయాత్రగా వెళుతున్నారన్నారు. ఇందులో గురుస్వాములు రామేశ్వర్‌రావు, హన్మాండ్లు చారి, నర్సింగ్ అప్ప, వీరేశం, గణేష్, నీలకంఠంలతో శివ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



శివస్వాములతో పూజలో పాల్గొన్న బోధన్ ఏసీపీ



మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి సునీత కుంచాల

క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలి

● జిల్లా న్యాయాధికారి కుంచాల సునీత

పెద్దబజార్, ఫిబ్రవరి 3: క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని కాలానుగుణంగా క్రమం తప్పకుండా అన్ని రకాల పరీక్షలు చేయించుకోవాలని జిల్లా న్యాయాధికారి కుంచాల సునీత సూచించారు. నగరంలోని జీజీహెచ్‌లో శనివారం ప్రపంచ క్యాన్సర్, జాతీయ మహిళవైద్యుల దినోత్సవంను పురస్కరించుకుని సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ జిల్లా కోర్టు మహిళ ఉద్యోగులకు జిల్లా ఫారెస్ట్ మహిళ ఉద్యోగులకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ మాట్లాడుతూ ప్రపంచంలో అతివేగంగా వ్యాప్తిస్తున్న మహ్మమ్మరి క్యాన్సర్ వ్యాధి అని, ప్రతి ఆరుగురు మరణాల్లో ఒకరు క్యాన్సర్‌తో మరణించిన వారు ఉంటారన్నారు. ఉదయం లేవడం వ్యాయమాలు చేసుకోవడం దైనందిన పనులు ఎవరికి వారే చేసుకోవడం వల్ల కొంత శారీరక శ్రమ అవుతుందని తెలిపారు. అనంతరం క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

రెంజల్,ఫిబ్రవరి3: మండలంలోని నీలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళలో అల్పాహారాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా అందజేయడం జరిగిందని పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగం గౌడ్, సాయరెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఇల్తెపు శంకర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సాంబిరెడ్డి, వెంకటేశ్వర్ రావులు విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం వేళ అల్పాహారాన్ని అందజేస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ప్రధానోపాధ్యాయులు ఇల్తెపు శంకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కిషోర్, చక్రవర్తి, గాంధీ, శ్రీనివాస్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

● మెండోరలో రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు ప్రారంభం

మెండోర, ఫిబ్రవరి3: ప్రతీ క్రీడాకారుడు గెలుపు ఓటములను సమానంగా సమానంగా స్వీకరించాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌రెడ్డి అన్నారు. శనివారం మెండోర మండల కేంద్రంలో బుట్టడి వినోద్ స్మారక కబడ్డీ, వాలీబాల్ పోటీలను తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో శ్రీనివాస్‌తో కలిసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు విక్కీయాదవ్ మాట్లాడుతూ ఓడిన గెలిచిన ఉత్సహంగా ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలకు పరిమితం కాకుండా జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చాలని అన్నారు. క్రీడాకారులు పట్టుదలతో క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఏదగాలని అన్నారు. టోర్నీలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వాలీబాల్ క్రీడలో 42జట్లు పాల్గొనగా కబడ్డీలో 40జట్లు పాల్గొంటు న్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్తింటి ముత్యంరెడ్డి, టౌన్ అధ్యక్షుడు గుండోజి రవి, జిల్లా కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు మహేష్, చరణ్, నరేందర్‌గౌడ్, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నాగేంద్ర, సుమో రాజేశ్వర్, మోతె గంగారెడ్డి, బద్దం అశోక్, బడాల సాయరెడ్డి, మౌలానా, గుర్రం గంగాధర్, నోముల రాజారెడ్డి, డీసీ గంగయ్య, దీపి, తదితరులు పాల్గొన్నారు.

జీవో నంబరు 55 వెంటనే రద్దు చేయాలి

ఏబీవీపీ డిమాండ్

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 3: వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించవద్దని జీవో నంబరు 55ను గవర్నమెంట్ వెనిక్కితీసుకోవాలని తెలంగాణ యూనివర్సిటీ ఏబీవీపీ నాయకులు డిమాండు చేశారు. శనివారం ఏబీవీపీ నాయకులు విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రజల ఆదాయ వనరు వ్యవసాయం ఈ వ్యవసాయ యూని వర్సిటీ సమాజానికి ఉపయోగపడే వినిత పరిశోధనలు జరుగుతున్న ప్రదేశం కాబట్టి జీవో నంబరు 55ను రాష్ట్ర ప్రభుత్వం వెనిక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమృత్ చారి, సింహాద్రి, సచిన్, మహార్షి, మహేశ్, శివా, అక్షయ్, పాల్గొన్నారు.

నేడు ప్రతిభ కళాశాల ప్రవేశ పరీక్ష : ప్రిన్సిపాల్

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 3:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాలల్లో 2024-25 విద్యాసంవత్సరానికి ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియేట్ ప్రవేశానికి సంబంధించిన ప్రవేశ పరీక్ష సీవోఈ సెట్ 2024 ఈ నెల 4న నేడు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట ల వరకు ప్రవేశ పరీక్ష ఎంపిక చేయబడిన కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ సంగీత ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఈ పరీక్ష టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ధర్మారం(బి), కంజర, ఆర్మూ ర్, సుద్దపల్లి, పోచంపాడ్, నవీపేట, కామారెడ్డి జిల్లాల్లో టీఎస్‌డ బ్ల్యూఆర్ఎస్(జేసీ) ఎల్లారెడ్డి, బిక్కనూరు, దోమకొండ, తాడ్వాయి, తడ్కోల్, కోయగుట్ట, తక్కడపల్లి, పెద్ద కొడప్‌గల్, కామారెడ్డి డిగ్రీ కళాశాల,పెద్ద ఎక్లార, బాన్సువాడ (బోర్గాం), నిర్మల్ జిల్లాలో ముథోల్, లెఫ్ట్ పోచంపాడు, జామ్, కడెం, బైంసా,ఈపరీక్ష నిర్వహించడబడుతుందని ప్రాంతీయ సమన్వకర్త అలివేలు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్‌లను అంత ర్జాలం నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష సకాలంలో హాజరు కావాలని,గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆర్సీవో సూచించారు. పరీక్ష ప్యాడు, బ్లూ,అర్ బ్లాక్ పెన్, వెంట తెచ్చుకోవాలని సూచించారు.

గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేకాధికారుల పాలన

భీమ్‌గల్ రూరల్, ఫిబ్రవరి03: గ్రామపంచాయితీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. రెండు రోజుల నుంచి ఆయా గ్రామ పంచాయితీలకు కేటాయించిన ప్రత్యేక పంచాయితీ పాలన అధికారులు రికార్డులను పరిశీలిస్తున్నారు. గ్రామాల్లో ప్రజలకు అత్యవసరమైన మౌలిక సదుపాయాలపైన పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులను గ్రామస్థులు ఘనంగా సన్మానిస్తున్నారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచ్ సేవలు అభినందనీయం

మోర్తాడ్, ఫిబ్రవరి3: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నికకు పాటుపడిన సర్పంచ్ గడ్డం చిన్నారెడ్డి, పాలకవర్గం అభినందనీయమని ఎంపీడీవో పన్నాల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం తిమ్మాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గాన్ని గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హజర్, కార్యదర్శి మహిపాల్, సిబ్బంది, వార్డు సభ్యులు,మహిళా సభ్యులు, అంగన్‌వాడి టీచర్‌లు, ఆశావర్కర్‌లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

టిప్పర్ బైక్ ఢీ.. ఒకరి మృతి

మోపాల్, ఫిబ్రవరి 3 : మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంజర్ ముల్లంగి బైపాస్ రోడ్డులో శనివారం మధ్యాహ్నం టిప్పర్ బైక్ ఢీకొనడంతో కంజర్ గ్రా మానికి చెందిన భాస్కర్ రెడ్డి (45) అక్కడికక్కడే మృతి చెందాడు. కంజర గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డి బైక్ పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు కంజర గ్రామస్థులు తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లాకేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈసంఘటనలో భాస్కర్ రెడ్డి మృతి చెందడంతో కంజర గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. గత కొంతకాలం క్రితం భాస్కర్‌రెడ్డి భార్య మృతి చెందిందని, మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారని గ్రామస్థులు తెలిపారు.

రైలు కింద పడి ఒకరి మృతి

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 3: మండల కేంద్రంలోని రైల్వే గేటు సమీపంలో రైలు కింద పడి ఒకరు మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మోతె గ్రామానికి చెందిన మంగళి కాశీరాం(35)గా గుర్తించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేవని, తెలిపారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మోదీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



హనుమాన్ ఫారంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్ రెడ్డి



డొంకేశ్వర్‌లో మోదీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

పెద్దబజార్, ఫిబ్రవరి 3: మోదీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పెద్దోళ్ల గంగారెడ్డి అన్నారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో అయన మాట్లాడుతూ బూత్‌స్థాయి కార్యకర్తలతో పార్టీ బలోపేతం ఎలా చేయాలి ఎలా పని చేయాలని పార్టీకార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు రోషన్‌లాల్‌బోరా, రాజు,శ్రీనివాస్, వినోద్, మధు, వేణు, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: రెంజల్ మండల భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా ఈర్ల రాజును నియమిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గోపికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోపికృష్ణ ఆధ్వర్యంలో నియామకపత్రాన్ని అందజేశారు. బీజేపీ సీనియర్ నాయకుడిగా పని చేసిన ఈర్ల రాజు పార్టీ కార్యక్రమాలలో క్రియాశీలకంగా పని చేస్తూ పార్టీ కొరకు నిరంతరం కృషి చేసినందుకు గుర్తిస్తూ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను అప్పగించారు. తనపై నమ్మకంతో పార్టీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన మండల శాఖకు, జిల్లా అధ్యక్షుడికి, ఎంపీ అర్వింద్‌కు నూతన మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం నిరంతరం పని చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చుక్క రాజు. నాయకులు వరప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

డొంకేశ్వర్:మండలం కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో శనివారం ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. మాజీసీఎం బీహర్ కర్పూర్ ఠాగూర్‌కు భారతరత్న అవార్డు ప్రకటించినసందర్భంగా మండల నాయిబ్రహ్మణ సంఘం సభ్యులు ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీహర్ కర్పూర్ ఠాగూర్ చేసిన సేవలను గుర్తు చేశారు. పేదప్రజల కోసం నరేంద్రమోదీ అనేక పథకాలు ప్రవేశపెట్టాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు మారంపల్లి గంగాధర్, బీజేపీ మండల అధ్యక్షుడు సురేందర్ ఏనుగందుల సాగర్, ప్రధానకార్యదర్శి రంజిత్, బాపురావు, చంద్రహస్, ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీ.మోహన్ రెడ్డి కోరారు. శనివారం మండలంలోని హనుమాన్ ఫారంలో నవీపేట, ఎడపల్లి, రెంజల్ మండలాలకు సంబంధించిన వివిధ మోర్చాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, శక్తికేంద్రాల ఇన్‌చార్జిల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 5నుండి 8 వరకు దేశవ్యాప్తంగా గావ్ ఛలో అభియాన్ అనే కార్యక్రమాన్ని పార్టీ చేపట్టిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గావ్ ఛలో అభియాన్ కోకన్వీనర్ సందీప్, బోధన్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీధర్, బీజేపీ మండలాల అధ్యక్షులు సరిన్, ఇంద్రకరణ్, గోపి, ఎంపీటీసీ రాధ, వంశీమోహన్, రాజేందర్, భూషణ్, శ్రీకాంత్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రావడానికి ప్రతీఒక్కరు కష్టపడి పని చేయాలని ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు యామాద్రిబాస్కర్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన గావ్ చలో గర్ చలో అభియాన్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బూత్‌స్థాయి నుంచి పటిష్టం చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళే విధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి జీవీ.నర్సింహరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పాలెపురాజు, పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, పోల్కం వేణు, నల్ల రాజారాం, కలిగోట గంగాధర్, మందుల బాలు, పులి యుగంధర్, కలిగోట ప్రశాంత్, కిరణ్, కార్తికసింగ్, రాజ్‌కుమార్, ఉదయ్‌గౌడ్, పల్లె శీను, ఖాందేశ్ ప్రశాంత్, రాము, వీర్‌సింగ్, సబబిక గౌడ్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరు: రుద్రూరు మండల కేంద్రంలో బీజేపీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పాల్గొని మాట్లాడారు. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. బీజేపీ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని కోరారు. కార్యకర్తలు ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రజలలో మమేకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

18 ప్రభుత్వ పాఠశాలలకు బెంచీల వితరణ



పాఠశాలలకు బెంచీలను వితరణ చేసిన గోవింద్‌ను సన్మానిస్తున్న ఎంఈవో

సిరికొండ ఫిబ్రవరి 3: సిరికొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు కేంద్ర పనుల శాఖ సహాయ కమిషనర్ గోవింద్ నాయక్ డ్యూయెల్ బెంచీలను ఉచితంగా అందజేశారు. గోప్యనాయక్ తండా, వర్త్యన్ తండా, సర్పంచ్ తండా,ఒంటిప్ప తండా, మహిపాల్ తండా,హుస్సేన్‌నగర్ తండా, సర్పెల్లితండా ప్రభుత్వ పాఠశాలలకు ఎంఈవో శ్రీనివాస్ సమక్షంలో డ్యూయెట్ బెంచీలను గోవింద్‌నాయక్ అందజేశారు. గతంలో పదకొండు ప్రభుత్వ పాఠశాలలకు బెంచీలను అందజేసిన కేంద్ర పన్నుల సహాయా కమిషనర్ గోవింద్ నాయక్‌ను ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు, నోడల్ అధికారి రాములు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ మండలంలోని మారుమూలన గల దూప్య తండా గ్రామానికి చెందిన తాను చిన్నతనంతో కింద కూర్చుండి చదువుకుని ఈ స్థాయికి వచ్చానని వివరించారు. చిన్నారులైన మీరు నావలె కిందా కూర్చుండవద్దనే లక్ష్యంతో తాను బెంచీలను వితరణ చేస్తున్నట్లు ఆయన అన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్పూర్తితో పే బ్యాక్ టూ సొసైటీ అనే నినాదంతో సమాజానికి సేవచేస్తున్నట్లు గోవింద్ నాయక్ చెప్పారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండి ఉపాధ్యాయులు తక్కువగా ఉన్న పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసి వారికి తానే వేతనాలను చెల్లిస్తానని ఎంఈవో శ్రీనివాస్ దృష్టికి తీసుకొచ్చారు. ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించడానికి ముందుకు వచ్చిన గోవింద్ నాయక్‌ను అభినందించారు. తమ పిల్లల కోసం ఇలాంటి చేయూతను అందించడంలో ముందుండాలని, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు బెంచీలను వితరణ చేసి సహకరించాలని ఎంఈవో గోవింద్ నాయక్‌ను కోరారు.గోవింద్ నాయక్ స్ఫూర్తిగా తీసుకుని యువకులు ముందుకు రావాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి రాములు,ప్రధానోపాద్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వాహనదారులకు సన్మానం



ఏర్గట్లలో హెల్మెట్ ధరించిన వారిని సన్మానిస్తున్న సీఐ శ్రీనివాస్

ఏర్గట్ల, ఫిబ్రవరి 3: ప్రతీ నెల నిర్వహించే రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తున్న ద్విచక్ర వాహనదారులను భీమ్‌గల్ సీఐ శ్రీనివాస్, ఏర్గట్ల ఎస్సై మచ్చేందర్ రెడ్డిలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతీ ఒక్కరు బాధ్యతగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

తొర్లికొండలో వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు



ఆలయంలో స్వామివారికి పూజలు చేస్తున్న భక్తులు

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి3: మండలంలోని తొర్లికొండ గ్రామంలో శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఉత్సవాలను భక్తులు, గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జాము నుంచే భక్తులు కొండపైకి చేరుకున్నారు. అనంతరం స్వామివారి పల్లకిని భక్తులు కొండపై చుట్టు ప్రదక్షిణ చేశారు. ఆలయంలో భక్తులు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు. నూతనంగా నిర్మించినున్న వెంకటేశ్వరస్వామి నిర్మాణానికి భక్తులు, గ్రామస్థులు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వీడీసభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీ.. నలుగురికి గాయాలు

నవీపేట,ఫిబ్రవరి3: మండలంలోని యంచ గోదావరి బ్రిడ్జిపై శనివారం రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో నలుగురికి గాయాలయ్యాయని ఎస్ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. నిజామాబాద్ మండలం తిర్మన్‌పల్లికి చెందిన రావుల మారయ్య, మారమ్మ అనే భార్యభర్తలు నిర్మల్ జిల్లా తానూర్‌కు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఎదురు వస్తున్న మరో బైక్ ఢీకొనగా నలుగురికి గాయాలయ్యాయని అన్నారు. ఈ ప్రమాదంలో మరో బైక్‌పై ఉన్న ఇద్దరి వివరాలు తెలియరాలేదని బాధితులను 108లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితురాలు మారమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎంఈడీ పరీక్షలకు 19మంది హాజరు

డిచ్‌పల్లి,ఫిబ్రవరి 3:తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని 2వ రోజు జరిగిన 1,2,3వ సెమిస్టర్ రెగ్యులర్, పరీక్షల్లో 19మంది విద్యార్థులకు గాను 19మంది పూర్తి స్థాయిలో హాజ ర య్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంట చంద్రశేఖర్ శనివారం తెలిపారు.

ప్రజాతంత్ర సోషలిస్టు విప్లమే మాస్‌లైన్ పార్టీలక్ష్యం

సిరికొండ ఫిబ్రవరి 3 :ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో ప్రజాతంత్ర సోషలిస్టు విప్లవమే సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ లక్ష్యమని రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి.ప్రభాకర్ అన్నారు.సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో పార్టీ జెండా అరుణపతాకాన్ని ప్రభాకర్ ఎగురవేసిన అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పిడివాదంతో కాకుండా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కమ్యూనిస్టు విప్లవకారులు కూడా తన పంథాను, కార్యక్రమాలను మార్చుకోవాలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విప్లవ పార్టీలు విప్లవోద్యమమే ఏకైక ఎజెండాగా ఐక్యమవుతున్నాయని అన్నారు. ఆలాఇటీవలె మూడు విప్లవ పార్టీలు కలిసిపోయినట్లు ఆయన అన్నారు. ఇందులో భాగంగా మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో బారీ బహిరంగా సభను నిర్వహించబోతున్నట్లు ప్రభాకర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో దేవరాం,రామకృష్ణ,రమేష్,రాజేశ్వర్,రమా, మండల నాయకులు పుష్ప,భూమేష్, పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

కోటగిరి,ఫిబ్రవరి3: పొతంగల్ మండల కేంద్రానికి చెందిన బొంతల శ్రీను(35)అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. శ్రీనుకు పెళ్లి కాగా భార్య నుంచి విడాకులు పొందాడు.అప్పటి నుంచి ఒంటరిగా ఉంటూ మద్యానికి బానిసయ్యాడు. మూడు రోజుల క్రితం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి పోచవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

కోటగిరి,ఫిబ్రవరి3: కోటగిరి మండల కేంద్రానికి చెందిన పటేల్ శ్రీనివాస్(30) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. శ్రీనివాస్‌కు సుమలతతో తొమ్మిదేళ్ల క్రితం వివాహం అయింది. బతుకు దెరువు నిమిత్తం శ్రీనివాస్ కుటుంబం ముంబాయికి వెళ్లి వచ్చింది. వీరికి ఇద్దరు సంతానం. శ్రీనివాస్ ఎలాంటి పని చేయకుండా మద్యానికి బానిసయ్యాడు. తెలిసిన వారి వద్ద అప్పులు చేస్తూ జులాయిగా తిరుగేవాడని ఎస్ఐ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఇంట్లో పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు.

మొరం ట్రాక్టర్ పట్టివేత

నవీపేట,ఫిబ్రవరి3: మండలంలోని అభంగపట్నం సమీపంలో అక్రమంగా తరలిస్తున్న మొరం ట్రాక్టర్‌ను పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. అనుమతి లేకుండా మొరంను అభంగపట్నం వైపు నుండి నవీపేట వైపు తరలిస్తుండగా సంబంధిత ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్ తరలించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అందజేసిన పోలీసులు



బాధితునికి అందజేస్తున్న సీఐ

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి3: మండలంలోని కలిగోట్ గ్రామానికి చెందిన లింబా ద్రి సెల్‌ఫోన్‌ను పడగొట్టుకోగా ఆసెల్‌ఫోన్ బాధితునికి డిచపల్లి సీఐ మల్లేష్ అందజేశారు. మూడు నెలల క్రితం మండలంలోని కలిగోట్ గ్రామానికి చెందిన లింబాద్రి సెల్‌ఫోన్ పోగొట్టుకు న్నాడు. ఆచూకి తెలుసుకొని సెల్‌ఫోన్‌ను పోలీసులు బాధితుడికి డిచ్‌పల్లి సీఐ కె.మల్లేష్ అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్సై సిహెచ్.తిరుపతి, పోలీసులు ఎస్.భూమేశ్వర్, తదిత రులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో బేకరిని తనిఖీ చేస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తారాసింగ్‌నాయక్

బేకరీలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి3: పట్టణంలోని కొత్తబస్టాండ్ సమీపంలో డాల్ఫిన్ బేకరిని శనివారం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తారసింగ్‌నాయక్ తనిఖీ నిర్వహించారు. కుళ్లిన కేక్‌లు విక్రయిం చిన ఆరోపణలు ఉండడంతో బేకరీలో ఆహార పదా ర్థాలు సేకరించారు. 20రోజుల తర్వాత రిపోర్టు వస్తోందని అప్పటి వరకు బేకరీని సీజ్ చేస్తున్నామని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌చౌహన్, సానిటరీ ఇన్‌స్పెక్టర్‌మహేష్, మోహన్, వెంకటేశ్, తదిత రులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మురికి కాల్వలను శుభ్రం చేయిస్తున్న ప్రత్యేక అధికారులు



మురికికాలువలను శుభ్రం చేస్తున్న దృశ్యం

మోపాల్, ఫిబ్రవరి3: గ్రామాల్లో ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఉండేందుకు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామంలోని మురికి కాల్వలను శుభ్రం చేయిస్తున్నారు. స్థానిక సర్పంచ్‌ల పదవీకాలం జనవరి31తో ముగిసిపోవడంతో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ప్రత్యేక అధికారుల పాలన వచ్చింది. మోపాల్ మండలంలోని న్యాల్‌కల్, సిర్పూర్, ముదక్‌పల్లి, మంచిప్ప, కులాస్‌పూర్, బాడ్సి, కంజర్,సింగంపల్లి, మోపాల్, ఠాణాకుర్దు, తదితర గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు నియమితులయ్యారు. వీరు ప్రతిరోజు మురికి కాల్వలు శుభ్రం చేయించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. స్థానికంగా పంచాయతీ అధికారులు అందుబాటులో ఉండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా చూడా లని ఉన్నతాధికారులు ఆదేశించడంతో గ్రామపంచాయతీ కార్యద ర్శులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. వీరిఆధ్వ ర్యంలోనే పాలన కొనసాగుతోంది. నిన్నమొన్నటి వరకు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు విన్నవించుకున్నారు.

గుర్తు తెలియని శవం లభ్యం

మోస్రా,ఫిబ్రవరి3: మోస్రామండలంలోని గోవూర్ గ్రామ శివారులో నిజామాబాద్ నుండి వర్ని ప్రధాన రహదారి పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు వర్ని ఎస్ఐ కృష్ణ కుమార్ తెలిపారు. ఉదయం వేళ వాకింగ్ కోసం వెళ్తున్న గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి గమనించి పోలీస్‌లకు సమాచారం ఇచ్చారు. 30 నుండి 35సంవత్సరాల వయసు గల వ్యక్తి మృతి చెంది ఉంటాడని ఎస్ఐ పేర్కొన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ముతీబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న అటవీశాఖాధికారులు

బాధితులకు చెక్కుల పంపిణీ

మోపాల్, ఫిబ్రవరి 3 :అటవీ ప్రాంతంలో మేత కోసం వెళ్లిన ఆవులను చిరుత దాడిలో మృతిచెందిన ఆవుల కుటుంబాలకు శనివారం ఎఫ్ఆర్‌వో రవిమోహన్‌భట్ నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని కాల్పోల్‌తాండ, మల్కాపూర్‌తాండ; అమ్రాబాద్ తండా, హనుమాన్‌తండాలకు చెందిన బాధితులకు రూ.30 వేల చొప్పున చెక్కులను అందజేశారు. ఆయన వెంట సెక్షన్ అధికారి సాయికుమార్, బీట్‌అధికారిప్రవీణ్, సాయికృష్ణ, తదితరులు ఉన్నారు.

ప్రత్యేక అధికారికి ఘన సన్మానం

సిరికొండ ఫిబ్రవరి 3: సిరికొండ గ్రామ పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్‌కుమార్‌ను శనివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని కలిసిన కాంగ్రెస్ నాయకులు ఆసీఫ్, శోభన్, దిగంబర్,మహేష్‌రెడ్డి తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వరకు గ్రామాన్ని అభివృద్ధికి సరియైన చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. గ్రామంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా సహకరించాని ప్రత్యేక అధికారి ప్రవీణ్‌కుమార్ కోరారు.

16న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక సంఘాలు పాల్గొనాలి

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి3: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక సంఘాలు పాల్గొనాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు, తెలంగాణ ప్రగతి శీల బీడీవర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సూర్యశివాజీ పిలుపునిచ్చారు. శనివారం ఆ ర్మూర్ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని మోదీ, అమిత్‌షాలు ఎన్నికల వాగ్దానాలకు భిన్నంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల ఉపాధిని దెబ్బకొడుతున్నారన్నారు. దేశంలో 45కోట్ల మంది కార్మికులు ఉండగా కేవలం ఐదు కోట్ల మందికే సామాజిక చట్టాలు అమలు చేయబడుతున్నాయని అన్నారు. ప్రజల సంపాదనను పెట్టుబడిదారులకు అప్పజెబుతున్నారని విమర్శిం చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు విక్రయిస్తున్నారని దీంతో కార్మికుల జీవన ప్రమాణాలు దెబ్బతీస్తున్నారని వారు ఆరోపించారు. ఈనెల 16న జరిగే సమ్మెలో పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఖాజామోయినోద్దిన్, నాయకులు బాలయ్య, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయు నాయకులు

అయ్యప్ప ఆలయ హుండీని ఎత్తుకెళ్లిన దొంగలు



ఎల్లారెడ్డిలో అయ్యప్ప ఆలయంలో హుండీని పగులగొట్టిన దొంగలు

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 3 : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో ఉన్న హుండీని దొంగలు శుక్రవారం రాత్రి పగులగొట్టి హుండీలో ఉన్న డబ్బులు ఎత్తుకెళ్లారని పూజారి ఆలయ కమిటీకి తెలిపారు. గతంలో రెండు సార్లు దొంగలు హుండీ పగులగొట్టినట్లు తెలిపారు. గతంలో పగులగొట్టిన హుండీని మరమ్మతులు చేయించి పెట్టగా మరోసారి దొంగలు హుండీని పగులగొట్టారని, ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కమిటీ తెలిపింది.



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును సత్కరిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యేను సత్కరించిన కార్డియాలజీ సొసైటీ

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 3: హైదరాబాద్‌లోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో జరిగిన కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జనరల్ చైర్మన్ వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాంధారి మాజీ ఎంపీపీ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు రోలర్‌తో సైలెన్సర్లను ధ్వంసం చేస్తున్న పోలీసులు

సైలెన్సర్లను ధ్వంసం చేసిన పోలీసులు

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 3: కామారెడ్డి పట్టణ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్రవాహనాలకు పెద్ద శబ్దం వచ్చే సైలెన్సర్లను ఉపయోగిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వాహనాలను గుర్తించి శనివారం సీఐ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు రోలర్‌తో సైలెన్సర్‌లను ధ్వంసం చేయించారు. మొత్తం 26 వాహనాల సైలెన్సర్లను వాహనాల నుంచి విప్పించి నిబంధనల మేరకు పంచానామా నిర్వహించి ధ్వంసం చేసినట్లు సీఐ తెలిపారు. మోటార్ వాహనాలు నడిపే వ్యక్తులు వాహన చట్టం ప్రకారమే వాహనాన్ని ఉంచుకోవాలని, నెంబర్‌ప్లేట్‌లు ఖచ్చితంగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. ఒకవేళ నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య

గాంధారి, ఫిబ్రవరి 3: మండలంలోని మత్ సంఘానికి చెందిన నీరడి సాయిలు(46) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు. సాయిలు కామారెడ్డి జిల్లా అగ్రికల్చర్ ఆఫీసులో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడికి గుర్జాల్ గ్రామానికి చెందిన అతని మరదలు మధ్య గొడవలు జరిగాయి. ఇరు కుటుంబాలు ఇరువురికి సర్ది చెప్పారు. అయితే గతనెల 31 న సాయిలు మరదలు ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లిపోవడంతో ఆమె కుటుంబీకులు గాంధారి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో తననే సదరు మహిళ గురించి అడుగుతారని భయంతో మనస్థాపానికి లోనై తన ఇంటిముందు గల ఇంద్రాగౌడ్ రేకులషెడ్డులో ప్లాస్టిక్ తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి భార్య విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ వివరించారు.

మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య



చాకలి మోహన్(ఫైల్)

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 3 : మద్యానికి బానిసై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎలారెడ్డి మండలంలోని భిక్కనూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్‌నూర్ గ్రామానికి చెందిన చాకలి మోహన్(24) అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసై తిరుగుతుండే వాడని, గత 15 రోజుల క్రితం భార్యతో గొడవపడి పుట్టింటికి పంపించాడు, శుక్రవారం అర్ధరాత్రి నివాసంలో అతని బెడ్ రూమ్‌లో భార్య చున్నీతో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం ఉదయం మృతుడి తల్లి ఇల్లు ఊడ్చడానికి గదిలోకి వెళ్లగా ఆత్మహత్య చేసుకున్నట్లు కనిపించి ంది. ఈవిషయాన్ని గ్రామస్థులకు, బంధువులకు తెలిపింది. మృతుడికి భార్య అర్చన, 9 నెలల కూతురు ఉన్నారు. తల్లి దుర్గవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లరెడ్డి ఎస్సై మహేష్ తెలిపారు.

దైవ దర్శనం చేసుకుని వెళుతుండగా ఆటో బోల్తాకొట్టి ఉపాధ్యాయుడి మృతి



హన్మాండ్లు (ఫైల్)

బీర్కూర్, ఫిబ్రవరి 3: బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో శ్రీవారిని దర్శించుకుని ఆటోలో తిరిగి వెళుతుండగా ఆటో బోల్తా కొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన హన్మాండ్లు(53) అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మిర్జాపూర్ గ్రామానికి చెందిన సబ్బిడి హన్మాండ్లు కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. అయితే శనివారం తన కుమార్తె కృష్ణవేణి పుట్టిన రోజు సందర్భంగా హన్మాండ్లు తన భార్య, కుమార్తె, అత్తమ్మలతో కలిసి ఆటోలో శ్రీవారిని దర్శించుకునేందుకు తెలంగాణ తిరుమల దేవస్థానానికి వెళ్లారు. శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. చాలా సేపు ఆలయ సన్నిధిలో సంతోషంగా గడిపారు. అనంతరం ఆటోలో తిరుగు ప్రయాణం అయ్యారు. కొండ దిగే క్రమంలో ఆటో డ్రైవర్ గేరు వేయకుండా న్యూట్రల్‌లో ఆటోను ముందుకు తీశాడు. ఆటో వేగంగా వెళుతూ అదుపు తప్పి మూడు పల్టీలు కొట్టింది. ఈ ఘటనలో హన్మాండ్లుకు ఆయన భార్య జయశ్రీ, కుమార్తె కృష్ణవేణి, అత్తమ్మ గంగమ్మ, ఆటో డ్రైవర్ దత్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే భక్తులు స్పందించి వారిని ఆటోలో నుంచి బయటకు తీశారు. అనంతరం క్షతగాత్రులను అంబులెన్స్‌లో నిజామాబాద్‌కు తరలిస్తుండగా హన్మాండ్లు మార్గమధ్యలో మృతి చెందాడు. ఇదిలా ఉండగా హన్మాండ్లు కుమార్తె, భార్య, అత్తమ్మ, డ్రైవర్లను నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. దత్తు కాళ్లు, చేతులు విరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. డ్రైవర్ ఆటోను న్యూట్రల్‌లో పెట్టి కొండపై నుంచి కిందకు దింపడం వల్లే ఆటో వేగంగా వెళుతూ ప్రమాదం చోటు చేసుకుందని భక్తులు తెలిపారు.

భూమి పంచి ఇవ్వలేదని
గొడ్డలితో హత్యాయత్నం

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 2 : భూమి పంచి ఇవ్వడం లేదని పాత కక్షలతో ఒక వ్యక్తిపై గొడ్డలితో దాడికి పాల్పడిన సంఘటన ఎల్లారెడ్డి మండలంలోని సాతెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాతెల్లి గ్రామానికి చెందిన మసగల్ల ప్రవీణ్ అనే వ్యక్తి తన తండ్రికి రావాల్సిన వాట 7 గుంటలలో సగం వాటా ఇవ్వాలని, వాళ్ల పెద్దనాన్న ఆయిన సదానందంతో గత కొన్ని రోజులుగా గొడవ పడుతూ ఉన్నాడు. శనివారం మధ్యాహ్నం ప్రవీణ్ గొడ్డలి పట్టుకుని సదానందం ఇంటికి బూతు మాటలు తిడుతూ గొడ్డలితో తల, చేతి, కాళ్లపై దాడి చేశాడు. అక్కడే గ్రామస్థులు చూసి గొడవను ఆపడానికి వెళ్లగా ప్రవీణ్ పారిపోయాడని సదానందం ఫిర్యాదు చేశారు. సదానందం ఫిర్యాదు మేరకు ప్రవీణ్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

భూ కబ్జాలు, బెదిరింపులకు పాల్పడిన వారి అరెస్టు

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 3: జిల్లా కేంద్రంలోని కాకతీయనగర్ కాలనీలో గల సర్వే నెంబర్ 206/4లో గల రిటైర్డ్ ఎమ్మార్వో తుమ్మల పోశెట్టి ప్లాట్‌ను కబ్జా చేసేందుకు ప్రయత్నం చేసిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపినట్లు డీఎస్పీ ప్రకాష్ తెలిపారు. 1989లో నీలం బొందయ్య అనే వ్యక్తి వద్ద తుమ్మల పోశెట్టి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఆ ప్లాట్‌కు ఫెన్సింగ్ వేసి కడిలను పాతాడని తెలిపారు. గతంలో భూ కబ్జాలు చేసిన జంగం శంకరయ్య, అతని కొడుకు జంగం శివకుమార్, ఆముదాల సంతోష్ అనే వ్యక్తులు ముగ్గురు ఒక్కటై ఎవరయితే ఇల్లు నిర్మించక ఓపెన్ ప్లాట్ ఉంచుతారో వారి ప్లాట్‌ను కొన్నట్లు కాగితాలను సృష్టించి మోసం చేసి ప్లాట్‌ను కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తారని తెలిపారు. ఇదేవిధంగా రిటైర్డ్ ఎంఆర్‌వో పోశెట్టికి ప్లాట్‌ను అమ్మిన నీలం బొందయ్య చనిపోగా వేరే వారి ద్వారా నీలం బొందయ్య కొడుకుల నుంచి కొన్నట్లు కాగితాలు సృష్టించి 2023లో పోశెట్టి పాతిన కడిలను కూలగొట్టారు. దీంతో పోశెట్టి విషయం తెలిసి వాటిని మళ్లీ పాతిపించి ఫెన్సింగ్ వేయడంతో శంకరయ్య, శివకుమార్, సంతోష్‌లు వచ్చి కడిలను విరగగొట్టి ధ్వంసం చేయడంతో పాటు పోశెట్టిని కులం పేరుతో తిట్టి అవమానపరిచి చంపుతానని బెదిరించడంతో పోశెట్టి దేవునిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో కేసు నమోదు చేసి విచారణ జరుపగా 2012లో తన అనుచరులతో కలిసి విద్యానగర్ ఓల్డ్ సాయిబాబా టెంపుల్ రోడ్డులో రాందాస్ అనే వ్యక్తి స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించాడని, అదేవిధంగా 2017లో అశోక్‌నగర్ తపాలశాఖకు చెందిన 3/85లో గల హద్దులను ధ్వంసం చేసి పిల్లర్లను వేసి ఆక్రమించుకునేందుకు ప్రయత్నించడానికి ఇరువురి ఇచ్చిన ఫిర్యాదులతో కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఆముదాల సురేష్ సైతం గతంలో తన కిరాణ దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా కేసు నమోదైంది. ఇద్దరు నేర చరితగల వ్యక్తులు అమాయక ప్రజల ప్లాట్లను ఆక్రమించుకునేందుకు ప్రయత్నించగా వారిని అరెస్టు చేసి శనివారం న్యాయమూర్తి ముందు హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. ప్రజలను మోసం చేస్తూ కబ్జాలకు, బెదిరింపులకు పాల్పడితే వారినై రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని డీఎస్పీ తెలిపారు.

భిక్కనూరు సిద్ధరామేశ్వర
ఆలయానికి పాదయాత్రగా శివస్వాములు



భిక్కనూరు, ఫిబ్రవరి 3: మండల కేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయానికి దోమకొండ మండల కేంద్రానికి చెందిన శివస్వాములు శనివారం పాదయాత్రగా తరలివచ్చారు. ఈ సందర్భంగా గురుస్వామి శివబత్తిలి సిద్ధరాములు ఆధ్వర్యంలో ఐదుగురు పాదయాత్రగా ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గురుస్వామి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం దోమకొండలో శివమాలను పెద్దసంఖ్యలో ధరించడం జరుగుతుందని, మొక్కులో భాగంగా సిద్ధరామేశ్వరస్వామిని దర్శించుకు న్నామన్నారు. కాగా వీరికి భిక్కనూరు శివస్వాములు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు ప్రవీణ్, జగదీశ్వర్, సాయి, మధు, తదితరులు పాల్గొన్నారు.

కొందరికే దీర్ఘకాలికంగా బాధ్యతలు ఎందుకు

● డీఈవోను ప్రశ్నించిన ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య



డీఈవోకు వినతి పత్రం అందిస్తున్న ఉపాధ్యాయసంఘ నాయకులు

కామారెడ్డిటౌన్, ఫిబ్రవరి 3: జిల్లా విద్యాశాఖలోని పలు విభాగాల బాధ్యతలను దీర్ఘకాలికంగా కొందరికే ఎందుకు అప్పగిస్తున్నారని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో డీఈవో రాజును ప్రశ్నించారు. శనివారం డీఈవోకు పలు అంశాలపై వివరాలు ఇవ్వాలంటూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏసీజీఈ, డీఎస్‌ఓ, టీసీఈబీల నియామకాలు, నిబంధనల కాలపరిమితి, నిరంతరంగా వారినే రెన్యువల్ ఎందుకు చేస్తున్నారని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంఈవోలు, కాంప్లెక్స్ హెచ్‌ఎంల వివరాలు అందించాలని కోరినట్లు తెలిపారు. మండలాల వారీగా అన్ని కేడర్‌లలో అక్రమ డిప్యూటేషన్‌లను ఎందుకు కేటాయిస్తున్నారని ప్రశ్నించినట్లు తెలిపారు. ప్రతి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయుల జీతభత్యాల బిల్లుల కోసం ఉపాధ్యాయులను వాడకూడదని, కొన్ని సంఘాల జిల్లా, మండల బాధ్యులు ఇష్టానుసారంగా డీఈవో, ఎంఈవో కార్యాలయాలలో పాఠశాల బోధన సమయంలో రావడం సరైంది కాదని తదితర అంశాలపై డీఈవోతో చర్చించినట్లు తెలిపారు.



షబ్బీర్ అలీని సన్మానిస్తున్న దోమకొండ నాయకులు

హైదరాబాద్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

భిక్కనూరు, ఫిబ్రవరి 3: ప్రభుత్వ సలహాదారులుగా షబ్బీర్‌అలీ బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి భిక్కనూరు మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి మాట్లాడుతూ.. షబ్బీర్‌అలీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి భిక్కనూరు మండలం నుండి పెద్దసంఖ్యలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయానికి తరలివెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, ఎంపీపీ గాల్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నాయకులు అంకం రాజు, లాంగారెడ్డి, సుదర్శన్, లింబాద్రి, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

షబ్బీర్ అలీని సన్మానించిన నాయకులు..

దోమకొండ: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారులుగా షబ్బీర్‌అలీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శనివారం హైదారాబాద్‌లోని సచివాలయంలో తనకు కేటాయించిన చాంబర్‌లో దోమకొండ మండల నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అనంత్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్,పిరంగి రాజేశ్వర్, నిమ్మ శంకర్, రామస్వామిగౌడ్, ఆశబోయిన శ్రీనివాస్, తాటిపల్లి శ్రీకాంత్,సీతారాం మధు,గోపాల్‌రెడ్డి, రమేష్, సంతోష్‌రెడ్డి, రాంలు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, తదితరులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫలితాలు విడుదల

బిచ్కుంద, ఫిబ్రవరి 3:ప్రభుత్వ డిగ్రీకళాశాల అటానమస్ బిచ్కుంద మొదటి సెమిస్టర్ ఫలితాలను తెలంగాణ విశ్వవిద్యాలయం పరీక్షలనియంత్రణ అధికారి ప్రొఫెసర్ అరుణ,ఏసీఓఈ శాంతాబాయిల చేతులమీదుగా విడుదల చేశారు. మొత్తం 57.45శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కార్డినేటర్ చంద్రశేఖర్, సీఓఈకే అశోక్, ఏసీఓఈ హనుమన్లు పాల్గొన్నారు.

నేడు టీఎస్‌డబ్ల్యూఆర్‌సీవో ఈసెట్ ప్రవేశ పరీక్ష

సదాశివనగర్, ఫిబ్రవరి 3: మండలంలోని మర్కల్ వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం టీఎస్‌డబ్ల్యూ ఆర్‌సీఓ ఈసెట్ ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రాధిక తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు నిర్ణీత సమయంలోగా హాజరుకావాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోరారు.

బాలికపై యువకుడి అత్యాచారం

● పట్టుకొని దేహశుద్ధి చేసిన స్థానికులు

బాన్సువాడ, ఫిబ్రవరి 3: పాఠశాలకు తీసుకెళ్తానని చెప్పి.. బాలికను లాడ్జికి తీసుకెళ్లి యువకుడు అత్యాచారానికి పాల్పడిన ఘటన జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. బాన్సువాడ సీఐ సత్యనారాయణ గౌడ్ కథనం ప్రకారం.. ఎల్లారెడ్డి మండలానికి చెందిన 13ఏళ్ల బాలిక బాన్సువాడ మండలంలోని ఓ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. బాలిక చదివేందుకు రోజూ తన గ్రామం నుంచి పాఠశాలకు వెళ్తూ.. వస్తుండేది. ప్రతిరోజూ లాగే శనివారం కూడా పాఠశాలకు బయలుదేరింది. బస్సు కోసం ఎదురుచూస్తుండగా.. అదే గ్రామానికి చెందిన బాబు అనే వ్యక్తి బైక్‌పై అటు వైపు వెళ్లసాగాడు. బాలికను గమనించిన బాబు తాను కూడా ఓ పని నిమిత్తం పాఠశాల వద్దకు వెళుతున్నానని.. తన వెంట రావాలని కోరాడు. అక్కడే ఉన్న బాలిక తండ్రి కూడా బాబు తెలిసిన వ్యక్తి కావడంతో సులభంగా నమ్మాడు. ఆ తర్వాత బాలికను నమ్మించి.. ఆమెను తీసుకొని బాన్సువాడలోని ఓ లాడ్జీకి వెళ్లి అత్యాచారం చేశాడు. బాలిక అరవడాన్ని గమనించిన స్థానికులు.. వెంటనే అప్రమత్తమై రాజును పట్టుకొని దేహశుద్ధి చేశారు. ఆ తర్వాత పోలీసులకు అప్పగించారు. బాలిక కుటుంబీకుల ఫిర్యాదు మేరకు రాజుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సీఐ సత్యనారాయణగౌడ్ తెలిపారు. కాగా, నిందితుడు బాబు గ్రామంలో జులాయిగా తిరిగేవాడు.

పార్లమెంట్ స్థానం గెలుపే లక్ష్యంగా పని చేయాలి

● కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి

బాన్సువాడ టౌన్/నస్రుల్లాబాద్/బీర్కూర్, ఫిబ్రవరి 3: రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంటు స్థానం గెలుపే లక్ష్యంగా ప్రతీ బీజేపీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బాన్సువాడ, నస్రుల్లాబాద్, బీర్కూర్‌లలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రతీ కార్యకర్త బూత్‌స్థాయిలో పనిచేసి బీజేపీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు అరుణతార, బద్దం మహిపాల్‌రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ భూపాల్‌రెడ్డి , జిల్లా కార్యదర్శి నారాయణ, నసురుల్లాబాద్ మండల అధ్యక్షుడు సున్నం సాయిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూత్రశాలల నిర్మాణానికి స్థల పరిశీలన

నిజాంసాగర్, ఫిబ్రవరి3: ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా బస్టాండ్ ఆవరణలో మూత్రశాలల నిర్మాణానికి శనివారం మాజీ జడ్పీటీసీ జయ ప్రదీప్, మాజీ వైస్ ఎంపీపీ మల్లికార్జున్‌లు స్థలాన్ని పరిశీలించారు. రూ.20లక్షలతో ప్రజా అవసరాల కోసం మూత్రశాలలు, వరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌస్ తదితరులున్నారు.

రూరల్ సీఐని కలిసిన బీజేపీ నాయకులు

బాన్సువాడటౌన్, ఫిబ్రవరి 3: బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణగౌడ్‌ను శనివారం బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐని కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గంగారెడ్డి, శంకర్‌గౌడ్, రాజు పాల్గొన్నారు.



బడి బయట బాలికను పాఠశాలలో చేర్పిస్తున్న దృశ్యం

బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి

నిజాంసాగర్ (మహ్మద్‌నగర్), ఫిబ్రవరి 3: బడి ఈడు పిల్లలు పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ తెలిపారు. విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. శనివారం మహ్మద్‌నగర్ క్లస్టర్ పరిధిలోని స్వరూప అనే బాలిక బడికి వెళ్లకుండా బడి బయట ఉంటున్న విషయాన్ని తెలుసుకున్న సీఆర్పీ శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి, బాలికను మహ్మద్‌నగర్ పాఠశాలలో చేర్పించారు.

బాధ్యతల స్వీకరణ

లింగంపేట, ఫిబ్రవరి 3: లింగంపేట పోలీసుస్టేషన్‌లో శనివారం ఎస్సై చెతన్యకుమార్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయన సిద్దిపేట జిల్లా దౌలతాబాద్ స్టేషన్‌లో బాధ్యతలు నిర్వహించిన చైతన్యకుమార్ ఇటీవల జరిగిన బదిలీలలో లింగంపేటకు బదిలీపై వచ్చారు. లింగంపేటలో పని చేసిన ఎస్సై ప్రభాకర్‌కు డీఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారి చేశారు.

ఇన్‌చార్జి ఆర్‌ఐగా వెంకట్‌రాజు

రామారెడ్డి, ఫిబ్రవరి 3:రామారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఆర్‌ఐగా వెంకట్‌రాజు శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి వారంరోజుల పాటు సెలవులపై వెళ్లడంతో మాచారెడ్డి మండల తహసీల్దార్ కార్యాలయం ఆర్‌ఐగా పనిచేస్తున్న వెంకట్‌రాజు అదనపు బాధ్యతలు చేపడుతారని తహసీల్దార్‌రోజా వివరించారు.

గ్రామ పంచాయతీల్లో సన్మానాలు

నిజాంసాగర్, ఫిబ్రవరి 3 :ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచుల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేకాధికారులు బాధ్యతలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, పాలకవర్గంతో పాటు ప్రత్యేకాధికారులను సన్మానిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం గోర్గల్‌లో సర్పంచ్ అంబవ్వ సాయిలుతో పాటు పాలకవర్గ సభ్యులను, ప్రత్యేకాధికారి అమర్ ప్రసాద్‌ను సీనియర్ నాయకులు దుర్గారెడ్డి సన్మానించారు. మహ్మద్‌నగర్ మండలంలోని బూర్గుల్ గ్రామంలో సర్పంచ్ సవేరా బేగం అఫ్జల్‌లతో పాటు వార్డు సభ్యులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

ఉప సర్పంచ్‌లకు వీడ్కోల్ సమావేశం

మాచారెడ్డి: మండలంలోని 33 గ్రామాల ఉపసర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో శనివారం ఎంపీపీ నర్సింగ్‌రావు వారిని సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో సర్పంచ్‌లకు తోడ్పాటును అందిస్తు ప్రజాసేవల్లో రెట్టింపు ఉత్సహంతో పనిచేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి గ్రామాలకు ప్రత్యేక అధికారుల పాలన సాగుతుందని సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌ల బిల్లుల విషయంలో వారితో మాట్లాడి ఇప్పించేందుకు కృషిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహరెడ్డి, నవీన్‌రెడ్డి, కిషన్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్: మండలంలోని మైలారం గ్రామ సర్పంచ్ ఒండ్ల యశోద మహేందర్ పదవికాలం ముగియడంతో శనివారం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మాండ్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 3: ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీజీఎల్‌ఎ 7 11 యూనియన్ క్యాలెండర్‌ను శనివారం ప్రిన్సిపాల్ సీహెచ్ హేమ చందర్ ఆవిష్కరించారు.

ఏబీవీపీ నాయకుల ఆందోళన



తరగతి గదులను సీజ్ చేస్తున్న ఎంఈవో ఎల్లయ్య

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 3: కామారెడ్డి పట్టణంలోని రామేశ్వర్‌పల్లి సమీపంలో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ రెండో బ్రాంచ్ వద్ద ఏబీవీపీ నాయకులు నిరసన తెలిపారు. స్కూల్ యాజమాన్యానికి విద్యార్థి సంఘ నాయకులకు వాగ్వాదం జరగడంతో ప్రిన్సిపాల్ రూమ్‌లోని ఫర్నిచర్‌ను, అద్దాలను ఏబీవీపీ నాయకులు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలో 8,9,10 తరగతులకు ఎలాంటి పర్మిషన్ లేకుండానే వేలకు వేలు ఫీజులను విద్యార్థుల నుంచి వసూలు చేస్తుందని, పర్మిషన్ లేకుండా పాఠశాలను కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. డీఈవో రాజు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లడంతో ఎంఈవో ఎల్లయ్యను పాఠశాలకు పంపారని టెన్త్ క్లాస్ విద్యార్థులకు స్పెషల్ పర్మీషన్ ఇస్తు 8, 9 తరగతులకు వేరే పాఠశాలకు అలాట్ చేస్తు ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని ఎంఈవో తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖలీల్, రోహిత్, సంజయ్, అల్తాఫ్, రాకేష్, భరత్, లిఖిత్, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి	
దర్శన్	- హనుమాన్
శాంతి	- గుంటూరు కారం
ప్రియా 70	- అంబాజీపేట మ్యారేజ్
ప్రియా 35	- కిస్మత్

బాన్సువాడ	
మహేశ్వరి	- అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్
వెంకటేశ్వర	- హనుమాన్

చికెన్ ధరలు



రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	160	180
వెన్‌కాబ్(కిలో)	:	100	180	210

